# ధర్మసాగర్‌లో జాతీయ జెండాల రెపరెపలు

## 17 గ్రామాల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 15 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంతోపాటు ధర్మసాగర్ మండలంలోని 17 గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ పీహెచ్‌సీతోపాటు గ్రామాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు దేశభక్తిని చాటుకున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా..**

ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బావుసింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిల్‌కుమార్ జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దిలీప్, ప్రభుత్వ పీహెచ్‌సీలో వైద్యుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

**సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ..**

ఈ సందర్భంగా తహసీల్దార్ బావుసింగ్, ఎంపీడీవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధి చేకూర్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**గ్రామాల్లోనూ పండుగ వాతావరణం**

మండలంలోని 17 గ్రామాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాల్లో దేశభక్తి గీతాలు, జాతీయ గీతాల నడుమ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, యువత, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



